₹30

సెప్టెంబర్ - 2019

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD

85



- కాలంతో నడిచిన కథకుడు బిఎస్.రాములు
- రైతాంగానికి 'కాళేశ్వరం' ఫలాలు
- మూసీనది ప్రళయం ఆరవ నిజాం దాతృత్వం
- ఫొటోగ్రఫీ ద్వారా వారసత్వ పరిరక్షణ

ISSN 2581-3188





# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 8 సంచిక : 1 పేజీలు : 68

సెప్టెంబర్ - 2019


# లోపలి పేజీల్లో...




ప్రజాకవి కాళోజీ నారాయణరావు ................ దక్కన్ న్యూస్ ................ 6

మూసీనది ప్రక్షాళన (ఎడిటోరియల్) ................ ఎం. వేదకుమార్ ................ 7

కాలంతో పాటు నడిచిన కథకుడు బి.ఎస్ రాములు ................ సంగిశెట్టి శ్రీనివాస్ ................ 9

1908 మూసీనది ప్రళయం ఆరవ నిజాం దాతృత్వం ................ పరవస్తు లోకేశ్వర్ ................ 13

సాహిత్యం-పర్యావరణం-పరస్పర సంబంధం ................ డా॥ ఆర్. సీతారామారావు ................ 17

ప్రజాకవి చెరబండ రాజు పదాలు ................ అంబటి వేకువ ................ 19

మూసీ నదిని పరిరక్షించుకుందాం ................ ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ ................ 23

ఫొటోగ్రఫీ ద్వారా వారసత్వ పరిరక్షణ ................ కొమ్మిడి విశ్వేందర్‌రెడ్డి ................ 26

ఏడేళ్ల పయనం ................ టీఆర్‌సీ పబ్లికేషన్స్ ................ 28

రైతాంగానికి అందుతున్న కాళేశ్వరం ఫలాలు ................ శ్రీధర్ రావు దేశపాండే ................ 29

బి.ఎస్.రాములుగారి సప్తతి వేడుకలు ................ కట్టా ప్రభాకర్ ................ 41

మట్టి విగ్రహాలే ఎంతో మేలు ................ దక్కన్ న్యూస్ ................ 46

విక్టోరియా డిసికా ................ హెచ్. రమేష్‌బాబు ................ 47

'మా ఎర్ర ఓబన్నపల్లె' ................ యామిని నల్ల ................ 50

డా.ఎన్.గోపి 'కవిత్వకవిత' ................ పెన్నా శివరామకృష్ణ ................ 52

ఇద్దరు మిత్రులు ................ చింతపట్ల సుదర్శన్ ................ 55

బాలసాహిత్యం - నా అనుభవాలు - సూచనలు ................ రామకృష్ణ కాంపాటి ................ 59

తెలంగాణ అస్తిత్వ వాద గొంతుక 'కుట్ర' ................ పరవస్తు విష్వక్సేన ................ 63



సంపాదకులు

**మణికొండ వేదకుమార్**

9848044713

editordeccan@gmail.com

సహాయ సంపాదకులు

**జాగాష్ విలి**

స్పెషల్ కరస్పాండెంట్

**కె. ప్రభాకర్**

8106721111

సర్క్యులేషన్

**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు

**నీరజ**

9030626288

ఫొటోగ్రాఫర్

**టి.స్వామి**

8374995555

కవర్‌పేజీ ఫొటో

**జి.వి.రమణ**

చిత్రాలు

**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @

CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS

ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా



TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

"CHANDRAM" 3-6-712/2, SLNo. 12,

Himayatnagar, Hyderabad - 500 029

TELANGANA

Mobile: 9030626288 Fax: 040-27635644

E-mail: desk.deccan@gmail.com

website : www.deccanland.com



**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సాహిత్యం విభాగంలో సలహాలు, సూచనలు అందించిన డా॥ ఎస్. రఘుకు మా కృతజ్ఞతలు


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక సాహిత్య విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# సాహిత్యం-పర్యావరణం-పరస్పర సంబంధం

సాహిత్యానికి, పర్యావరణానికి మధ్య సంబంధం ఏమిటనే సందేహాత్మక ప్రశ్న 'ప్రజా వాగ్గేయ సాహిత్యం-పర్యావరణతత్వం' అని అంటున్నప్పుడు సహజంగానే ఉదయిస్తుంది. సాహిత్యాన్ని సాహిత్య ప్రమాణాలతోనే చూడాలనే ధోరణి ఉన్నప్పుడు ఇటువంటి సందేహం కలగటం సహజం. అదేవిధంగా సాహిత్యం కళకు, సృజనకు సంబంధించినది. పర్యావరణం శాస్త్ర సంబంధమైనది కదా అనే భావన కూడా కలుగుతుంది. సాహిత్యం, పర్యావరణం రెండూ పరస్పరం సంబంధం లేని, పొసగని విషయాలుగా కూడా అనిపిస్తాయి. ఈరెండు అంశాల మధ్య అత్యంత సన్నిహిత సంబంధం ఉందనే అవగాహన కూడా ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా సాహిత్య విశ్లేషణల్లో ప్రబలంగానే కనిపిస్తుంది. అయితే 1960ల తరువాత అటు పారిశ్రామిక ఆధునిక పెట్టుబడిదారీ సమాజాలు, ఇటు అంతగా అభివృద్ధి చెందని, అప్పుడప్పుడే అభివృద్ధి చెందుతూ ఉన్న దేశాలు, సమాజాలలోనూ ఆధునికానంతర స్థితికి, పర్యావరణ సమస్యలకు సంబంధం ఉందనే అంశాన్ని అధ్యయన విశ్లేషణలు తెలుపుతున్నాయి. ఈ రెండింటి మధ్య కొన్ని సామ్యాలను, సాధారణ లక్షణాలను పరిశోధకుల అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. "Reflection on the Postmoden Condition and reflection on the environmental crisis have much in common. The both involve efforts to under stand the culture of modern civilization and how it has come to its Present State" దీనినిబట్టి చూస్తే అటు ఆధునికానంతర స్థితి, ఇటు పర్యావరణ సంక్షోభాలు రెండూ తమ ప్రతిఫలనాత్మక యోచనలో ఆధునిక నాగరికతా సంస్కృతి ప్రస్తుతం ఉన్న దశకు చేరటానికి గల కారణాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.



ఆధునికానంతర స్థితిని అర్థం చేసుకోవడానికి సాగించే యత్నం, పర్యావరణ సంక్షోభాలను తెలుసుకునేందుకు సాగించే ప్రయత్నం రెండూ కూడా పాశ్చాత్య నాగరికతను అణచివేత స్వభావం కలదిగా చూస్తాయి.

అందుకని కొత్తవి, లేదా పునరుద్ధరింపబడిన అనుభవం, ఆలోచన జీవనం మొదలైనవి సృష్టించుకోవడానికి చూస్తాయి. ఆధునికానంతర స్థితికి ఆధునికతపై విశ్వాసం సన్నగిల్లింది. అలాగే ప్రగతి, వికాసయుగ హేతుబద్ధతలపై విశ్వాసం కోల్పోయింది. అయితే ఇవి సాంస్కృతిక రూపాలుగా మానవత్వాన్ని స్వీయ విధ్వంసం దిశగా నడిపేవిగా పేర్కొనటం జరుగుతుంది. అదేవిధంగా ఆధునికానంతర రాజకీయ సిద్ధాంతాలను గురించి మాట్లాడేవారు పర్యావరణ ప్రతిఘటనను, స్త్రీవాద క్రియాశీలతతో కలిపి నూతన రాజకీయ రూపంగా భావిస్తుంటారు. అందుకే విశ్లేషకులు భావించేదేమంటే "Clearly Postmodemism and enviraonmntalism are of great significance to each other, Yet little effot has been mad to relate the discource on postmodernity with the discourse on the environmental crisis" పోస్ట్ మాదర్నిజం, పర్యావరణవాదం రెండూ కూడా పరస్పరం ఎంతో ప్రాధాన్యం కలిగి ఉన్నటువంటివి. అయితే ఈ రెండు ప్రవచనాలను ఒకదానికొకటి పరస్పరం సంబంధం ప్రాధాన్యం గలవిగా భావింపబడలేదు. ఇందువల్ల జరిగిందేమిటో విశదపరచుకోవాల్సిన అవసరం ఉంది.

"The failure to relate these two discourses exemplifies the disjunction between tho two cultures, literature and science" ఈ రెండు విధాలయిన సిద్ధాంత ప్రవచనల మధ్య నంబంధాన్ని గుర్తించకపోవటం అనేది సాహిత్యం, శాస్త్రాలకు మధ్య గల ఒక వియోగం కలదనే అంశానికి ఉదాహరణగా నిలుస్తుంది. శాస్త్ర సంస్కృతి, సాహిత్య సంస్కృతుల మధ్య విచ్ఛేదాన్ని కూడా ఇది పట్టి ఇస్తుంది.

దీనివల్ల జరిగినదేమంటే పోస్ట్ మాడర్న్ స్థితిగతుల మీద జరిగిన చర్చ విశ్లేషణ అంతా సాహిత్య అధ్యయనం, పాపులర్ సంస్కృతి అధ్యయనాల చుట్టూ తిరుగుతుంది. పర్యావరణ సంక్షోభం మీద జరిగిన చర్చ, విశ్లేషణ అంతా సైన్స్, టెక్నాలజీల చుట్టూ తిరుగుతుంది. చర్చ ఎప్పుడో తప్ప అర్థశాస్త్రం మీదకు రాదు. ఈ రెండింటి మధ్య సంబంధ రాహిత్య స్థితిని గురించి వ్యాఖ్యానించిన విశ్లేషకులు ఈవిధంగా అభిప్రాయపడ్డారు.

"Books on Postmodemism are found in book shops on shelves devoted to theory of literature, while books on the environent tend to be found along with books on Scince" పుస్తక విక్రయశాలల్లో పోస్ట్ మాదర్నిజం మీద పుస్తకాలు సాహిత్య సిద్ధాంతాల అరల్లో కనిపిస్తే పర్యావరణం మీద గ్రంథాలు సైన్సు దొంతరలలో దర్శనమిస్తాయి. ఇట్లాంటి పరిస్థితి అంతర్జాతీయంగా కూడా ఉండటంవల్ల సాహిత్యానికి, పర్యావరణానికి మధ్య సంబంధం ఏమీ లేదు అనే ధోరణితోనే ఉండటం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు అధ్యయనం ఈ రెండింటి మధ్య ఉన్న వియోగాన్ని కొంతమేరకు నివారిస్తుంది. అంతర్జాతీయంగానే ఇట్లాంటి వైఖరులు ప్రదర్శితమవుతూ ఉన్నప్పుడు జాతీయంగా కానీ, స్థానిక సాహిత్య సమాజాలలో గానీ సాహిత్యానికి, పర్యావరణానికి మధ్య సంబంధం ఉంటుందనే అవగాహన కలగటం దుర్లభం. సాహిత్యం- పర్యావరణ అధ్యయనం సంస్కృతుల మధ్య ఏర్పడ్డ ధూరాలను అధ్యయనం ఏదో ఒక మేరకు తగ్గిస్తుంది. అధిగమించేందుకు కావలసిన ఒక అవగాహనను కల్పిస్తుంది. సాహిత్యం-పర్యావరణం రెండూ ఒకదానికొకటి సంబంధం లేని విషయాలుగా కాకుండా ఇవి పరస్పరం ఒకదానితో ఒకటి సంవదించేవిగా గుర్తించడం అవసరమనే విషయాన్ని నొక్కి చెపుతుంది.

నిజానికి సాహిత్యం-పర్యావరణం రెండూ పరస్పరం భిన్న అంశాలు. సాహిత్య స్వభావం, లక్షణం, లక్ష్యం, ప్రయోజనం రూపం వేరు. అలాగే సైన్సు లేదా పర్యావరణం వేరు అయినప్పటికీ ఈ రెంటినీ కలిపి అధ్యయనం అనుశీలనను ఇంటర్ డిసిప్లినారిటీని ఆధారభూతంగా చేసుకుని సాగుతుంది. తద్వారా సాహిత్య అధ్యయనాలలో ఇటీవల కాలంలో 'ఇంటర్ డిసిప్లినారిటీ' అనే భావన, దీని ప్రాతిపదికగా పరిశోధన, పరిశీలన, విశ్లేషణ, అన్వయం మొదలైనది జరగటానికి గల దారులను ఈ ప్రాజెక్ట్ అధ్యయనం ఏర్పరచగలుగుతుంది. సాహిత్య అధ్యయన, పరిశోధనలకు ఇంటర్ డిసిప్లినారిటీ విధానం వల్ల ఒనగూడే ప్రయోజనాలు కూడా ఈ అధ్యయనం విశదపరుస్తుంది.

ఇంటర్ డిసిప్లినారిటీ అనేది రెండు భిన్న జ్ఞాన వ్యవస్థలకు సంబంధించిన అంశాలను ఆయా అనుశాస నాలకు సంబంధితమై ఉన్న అవగాహనలను సమన్వయపరచి నూతన జ్ఞాన వ్యవస్థకు మార్గాన్ని ఏర్పరుస్తుంది. జ్ఞానాన్ని అనుశాస నాలుగా విభజించటం, రూపుదిద్దు కోవటం ఈ అనుశాసన జ్ఞాన ఆధారంగా సాగుతుంది. మానవ జీవనం, సమాజాలు అన్నీ ఆయా అనుశాసన జ్ఞాన వ్యవస్థలు ఇచ్చిన ఆధారంగా సాగుతుంది. మానవ జీవనం, సమాజాలు అన్నీ ఆయా అనుశాసన జ్ఞాన వ్యవస్థలు ఇచ్చిన ఆధారంగా నడుస్తాయి. తిరిగి వాటిని మెరుగుపరుస్తాయి. ప్రగతి, వృద్ధిని సాధిస్తుంటాయి. ఈమొత్తం క్రమం కొత్త జ్ఞానాన్ని ఏర్పరచుకోవటం ద్వారా ఆయా సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తాయి.

**అనుశాసనం (discipline) నిర్వచనం:**

"The Tern 'discipline" has two principal modern usages: it refers to a Particulr branch of learning or body of Knowledge, and to the maintenance of order and control...." దీనినిబట్టి చూస్తే 'అనుశాసనం' ఒక జ్ఞానాన్ని నేర్చుకునే శాఖగా ప్రత్యేకతను కలిగి ఉంటుంది. ఇది ఒక క్రమాన్ని, నియంత్రణను నిర్వహణ రీత్యా కలిగి ఉంటుంది. అనుశాసనం ప్రత్యేక రకమైన నైతిక శిక్షణను ఇస్తుంది. ఇది సరైన ప్రవర్తనను నేర్పుతుంది. అదే విధంగా స్వయం నియంత్రణను కలిగి ఉండేట్లు చేస్తుంది. పర్యావరణం అనేది శాస్త్రగత అనుశాసనం. ఏ శాస్త్రానికైనా ఒక లక్ష్యం, ఉద్దేశ్యం ఉంటుంది. దానిని ఈ క్రింది విధంగా చెప్పుకోవచ్చు. "The goal of scientific discipline was therefore necessarily narrow: to establish the laws that explain natural Phenomena with in its own field, and thus to account for only a small part of reality" శాస్త్ర సంంధ అనుశాసనం సహజ దృగ్విషయ నియమాలను తన క్షేత్ర పరిధిలో మాత్రమే వివరించి స్థాపిస్తుంది. కేవలం ఒక శకల మాత్ర వాస్తవికతను మాత్రమే అది పరిగణలోకి తీసుకుంటుంది. ఈరకంగా దీని పరిధి పరిమితమైనది. అలాగే సాహిత్యం ఒక అనుశాసనంగా తన పరిధిలోనే ఆలోచన చేస్తుంది. రచన, సృజన, శిల్పం, సాహిత్య విలువలు, సౌందర్యం మానవ ఉద్వేగాలు, ప్రక్రియా వైవిధ్యం లాంటి అంశాలను కలిగి ఉంటుంది. ఈ రెండు అనుశాసనాలు వాటివాటి మేరకే వర్తిస్తాయి. అయితే ఏరెండు లేదా అంతకు మించిన అనుశాసన వ్యవస్థలు నిర్మించిన జ్ఞానాన్ని ఒకదానితో ఒకటి అనుసంధాన పరచటం, అన్వయించటం ద్వారా అనుశాసనానంతర అధ్యయన, అవగాహనల ద్వారా నూతన జ్ఞాన వ్యవస్థకు మార్గం ఏర్పడుతుంది. జ్ఞాన విస్తృతి కలుగుతుంది. కాగా "Vico claimed that knowledge is always constructed by humans rather than simply discovered nature" జ్ఞానం ఎల్లప్పుడు మానవులు నిర్మించుకునేది. అది ప్రకృతిలోంచి కనుక్కొనేది కాదు. అందువల్లనే పర్యావరణం సంబంధమైన వివిధ అవగాహనలను, తాత్విక ధోరణులను, ఆలోచనలను, ఇటు సాహిత్య ఉద్వేగాలను, అభివ్యక్తులను, సందేశాలను అనుసంధానించు కొని, అన్వయాత్మక అధ్యయనం ద్వారా సరికొత్త జ్ఞాన అవగాహనలను పొందగల వీలుంది. ఈ దృష్ట్యా ఈ అధ్యయనం మల్టీ డిసిప్లినరీ అధ్యయనం పద్ధతికి సరియైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ అధ్యయనంలో సాహిత్యం, పర్యావరణం, శాస్త్ర సంబంధ అంశాలు, సంస్కృతి, ఆర్థికాంశాలు, రసాయన, జీవ భౌతిక శాస్త్రాలు, తత్వశాస్త్ర సంబంధితాలను తనలో ప్రక్షిప్తం చేసుకుని కనిపిస్తుంది. కేవలం తత్త్వశాస్త్ర ప్రతిపాదనలు పర్యావరణ సంక్షోభాలను నివారించలేవు. కేవలం శాస్త్ర, సాంకేతిక అధ్యయన జ్ఞానం పర్యావరణ సమస్యలను అధిగమించలేవు. కేవలం సాహిత్య సృష్టి, విమర్శ, విశ్లేషణలు పర్యావరణ విధ్వంసాలకు అడ్డుకట్ట వేయలేవు. ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, శాస్త్ర విధానాలు, వాటి నిర్ణయాలు, ఫలితాలు మానవాళి ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రవర్తనలు, వైఖరులు, ధోరణులు రూపొందించుకునేందుకు కావలసిన అవగాహనలను చైతన్యాలను ఈ ఇంటర్ డిసిప్లినరీ కోణంలో సాధించవచ్చు. "Human relations with the environment have a history, and the perception of such relations is also historical" మానవ సంబంధాల చిత్రణ సాహిత్యం చేస్తుంది. మానవ సంబంధాలు, సామాజిక ఆర్థిక సంబంధాలకు ఒక చరిత్ర ఉంది. ఆ సంబంధాలను అర్థం చేసుకున్న తీరుకు కూడా చరిత్ర ఉంది. ప్రజా వాగ్గేయ సాహిత్యం ఆ దృష్ట్యా ప్రకృతికి, మానవులకు మధ్యగల సంబంధాలను విపులీకరిస్తుంది.

సాహిత్యానికి, పర్యావరణానికి మధ్యగల సంబంధాన్ని అవగతం చేసుకునే క్రమం ఒకటి ఆంగ్ల సాహిత్యంలో 1960-70ల నాటికే ప్రారంభమైంది. ఎన్నో విధాలయిన విశ్లేషణాత్మక గ్రంథాలు వెలువడ్డాయి. ఒక విశ్లేషకుడు ఈ రెంటి మధ్యగల సంబంధాన్ని బోధపరచుకునే క్రమంలో ఏ ప్రశ్న వేశాడో ఈ క్రింది విషయం ద్వారా తెలుస్తుంది. "Michael P.Conhen asks: is "Literature and environment" a Sub-discipline of literary studies, or an extension out o literary studies into environmental sciences or a practice largely within the Paradigms of the humanities and social sciences" సాహిత్యం అధ్యయనాలలో ఒక ఉప అనుశాసనంగా సాహిత్యం, పర్యావరణాలను చూడటం లేదా పర్యావరణ శాస్త్ర అధ్యయనాలలోకి సాహిత్యం అధ్యయనాన్ని ప్రవేశపెట్టడం, మానవీయ, సామాజిక శాస్త్రాల ప్రమాణాలను ఆధారం చేసుకుని అధ్యయనాలను ఆచరణగా మార్చడం ఈ మూడింటి యొక్క సమాహారంగా సాహిత్యం-పర్యావరణ సంబంధం ఉంటుంది. సాహిత్య సృజనకు, సృజించబడిన సాహిత్యాలకు పర్యావరణానికి మధ్య దూరమేమీ లేదు. అలాగే సాహిత్యం ద్వారా చిత్రితమైన పర్యావరణాంశాలకు సాహిత్య విమర్శ, విశ్లేషణలకు కూడా కృత్రిమమైన దూరం ఏమీ లేదు. నేటి సామాజిక, సాహిత్య, పర్యావరణ అవసరాల దృష్ట్యా వీటి మధ్య ఉన్న అంతస్సంబంధాలను ఎటువంటి సందేహం లేకుండా అర్థం చేసుకోవచ్చు. అటు సాహిత్యానికి, ఇటు పర్యావరనానికి ఈ విధంగా అర్థం చేసుకోవటం, బహు విధాలుగా ఉపయుక్తం.

**నిజానికి సాహిత్యం-పర్యావరణం రెండూ పరస్పరం భిన్న అంశాలు. సాహిత్య స్వభావం, లక్షణం, లక్ష్యం, ప్రయోజనం రూపం వేరు. అలాగే సైన్సు లేదా పర్యావరణం వేరు అయినప్పటికీ ఈ రెంటినీ కలిపి అధ్యయనం అనుశీలనను ఇంటర్ డిసిప్లినారిటీని ఆధారభూతంగా చేసుకుని సాగుతుంది.**

(ప్రముఖ కవి, విమర్శకుడు డా॥ సీతారాం యుజిసికి సమర్పించిన మేజర్ రీసర్చ్ ప్రాజెక్ట్ - "ప్రజా వాగ్గేయ సాహిత్యం-పర్యావరణ తత్త్వం" - అముద్రిత గ్రంథం నుండి)

-డా॥ ఆర్. సీతారామారావు, m : 9866563519
e : silametaphor@gmail.com